# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 04-06-2026 నుండి 10-06-2026

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుండి 37 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 26 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 34 నుండి 37 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 26 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయలు**

- కూరగాయల సాగు కోసం భూమిని లోతుగా దున్ని, గుంటకాలు వేసి మెత్తటి నేల తయారు చేసి, నీరు నిల్వ ఉండకుండా సరైన డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి.
- నేల సారాన్ని మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు బాగా కుళ్లిన బయోఫోర్టిఫైడ్ పశువుల ఎరువు (FYM)తో పాటు జనుము, జీలుగ పచ్చిరొట్ట ఎవురులను పెంచి కలియదున్నాలి
- ఆరోగ్యకరమైన కూరగాయల నారును పెంచడానికి మరియు నీరు నిల్వ కాకుండా ఉండేందుకు 15–20 సెం.మీ. ఎత్తులో ఎత్తైన నారు మడులను తయారు చేయాలి.
- కూరగాయల పంటల నారును రక్షిత పరిస్థితుల్లో (Protected Conditions) పెంచాలి.
- నేల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు మరియు నారు పెరుగుదలను మెరుగుపరచేందుకు నారు మడులను ట్రైకోడెర్మాతో శుద్ధి చేయాలి.
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- కాయ తొలిచె పురుగులు మరియు పాము పొడ నియంత్రణకు ఫ్లుబెండియమైడ్ + థయోడికార్బ్ 75 %wp @ 1 గ్రా. /లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- దోసకాయ జాతి పంటలలో పండ్ల ఈగ నివారణకు ఫెరోమోన్ ట్రాప్స్‌ను ఏర్పాటు చేయాలి
- మిరప
    - జూన్ నెలలో లోతైన దుక్కి, పశువుల ఎరువు, వేపపిండి మరియు జీవ నియంత్రణ కారకాల వినియోగం ద్వారా నేల సారవంతత పెరిగి, నేల ద్వారా వ్యాపించే వ్యాధులు తగ్గుతాయి.
    - ఎత్తైన మడులు లేదా రిడ్జ్‌ల ఏర్పాటు, సరైన నీటి పారుదల, డ్రిప్ మరియు మల్చింగ్ వలన మిరప పంట వర్షాకాలంలో బాగా స్థిరపడి అధిక దిగుబడిని ఇస్తుంది.

పండ్లు

- **మామిడి**
  - బాగా తయారైన పండ్లను మాత్రమే కోయాలి.
  - కాయలను 6 నుండి 7 సెంటీ మీటర్ల కాడతో కోయవలెను. భూమికి దగ్గరగా వున్న కాయలను 2- 3 సెంటీ మీటర్ల కాడతో కోయాలి. తద్వారా సొన స్రవించుట వల్ల హాని జరగకుండా కాయ కాడ కనీసం 2 సెం.మీ. పొడవు ఉండేలా చూడాలి.
  - కోసిన పండ్లలో సొన తొలగించి, ప్రీ-కూలింగ్ చేయాలి, ఈ సమయంలో కాయల పైన చిన్న మచ్చగాని లేదా చిన్నదెబ్బగాని తగిలిన యెడల అవి నిరాకరించబడతాయి.
  - కత్తిరింపు మరియు అంతర కృషి పనులను చేపట్టడానికి ముందు, చెట్లకు 15 రోజుల విశ్రాంతి సమయాన్ని కల్పించాలి.
- **జామ** - టీ దోమ మరియు కంకర్ సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్@ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **కమలంపండు** – వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నుండి మొక్కలను కాపాడడానికి చైనాక్లే (కయోలిన్) ను 25 కేజీలు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారీచేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
  - నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియుకాయ బాగా పెరగడానికి నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
  - అంబేబహార్ (జూలై-ఆగస్టు) పంట కోసం నిమ్మ మరియు బత్తాయిలో కాయపెరుగుదలను మెరుగుపరచడానికి పొటాషియం నైట్రేట్ @ 10 g/l మరియు సిట్రస్స్పెషల్ @ 5 g/l నీటికి కలిపి పిచికారీ చేయాలి
  - బత్తాయిలో మంగు నివారణకు, ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీచేయాలి.
- **నేరేడు** - జూన్ నెలలో పండ్లు ఊరే దశలో లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 5 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమం (ఫార్ములా-4) కలిపి పిచికారీ చేయాలి. ఈ మిశ్రమం వాడటం వల్ల పండ్ల నాణ్యత మరియు పరిమాణం గణనీయంగా మెరుగుపడుతుంది.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- **పసుపు**
    - ➢ అట్రాజిన్ అనే కలుపు మందును 500 గ్రాములు ఒక ఎకరాకు ఉండే విదంగా పసుపు విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే భూమిపై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.
    - ➢ మొదటి తొలకరి రాగానే జూన్ మొదటి వరం లో విత్తనాన్ని నాటుకోవాలి. రెండు వరసల మధ్య ౩౦ సె.మీ మరియు మొక్కకు మొక్కకు మధ్య 15 సె.మీ ఉండే విదంగా విత్తనం నాటుకోవాలి. బెడ్ పద్దతిలో పసుపు సాగు చేసుకున్నట్లైతే దుంప కుళ్ళు నుండి నివారణ లభిస్తుంది.
    - ➢ పసుపులో ౩౦ మిక్రోన్స్ ఉండే నల్ల రంగు ప్లాస్టిక్ మల్చింగ్ వాడడం ద్వారా కలుపుని నివారించడమే కాకుండా నీటి వినియోగ సామర్ధ్యం కూడా పెరుగుతుంది
- **అల్లం**
    - ➢ అట్రాజిన్ అనే కలుపు మందును 500 గ్రాములు ఒక ఎకరాకు ఉండే విదంగాఅల్లం విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే భూమిపై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.
    - ➢ రెండు వరసల మధ్య ౩౦ సె.మీ మరియు మొక్కకు మొక్కకు మధ్య 20 సె.మీ ఉండే విదంగా విత్తనం నాటుకోవాలి. బెడ్ పద్దతిలో అల్లం సాగు చేసుకున్నట్లైతే దుంప కుళ్ళు నుండి నివారణ లభిస్తుంది.విత్తన దుంపలు నాటేటపుడు మొలకెత్తిన భాగాలు పైకి ఉండే విదంగా జాగ్రత్త పడాలి.
- **అలొవెరా** - ఒక హెక్టారుకు 10,000–12,000 పిలకలు (suckers) అవసరం. వీటిని చతురస్ర పద్ధతిలో లేదా త్రిభుజాకార పద్ధతిలో నాటాలి. అనంతరం అవసరాన్ని బట్టి క్రమం తప్పకుండా నీటిపారుదల ఇవ్వాలి.
- **అశ్వగంధ** - క్రమం తప్పకుండా నీటిపారుదల చేయాలి మరియు కలుపు నివారణ చేపట్టాలి.
- **లెమన్‌గ్రాస్** - వ్యాధి నివారణ చర్యలు కొనసాగించాలి మరియు క్రమం తప్పకుండా నీరు పెట్టాలి.
- **జెరానియం** - ప్రతి వారం కోత కొనసాగించాలి. కోసిన ఆకులను 24 గంటలు నీడలో ఆరబెట్టి తరువాత డిస్టిలేషన్ (నూనె సేకరణ) చేయాలి.
- **పుదీనా** - క్రమం తప్పకుండా నీటిపారుదల చేయాలి మరియు వారానికి ఒకసారి కోత చేపట్టాలి.
- **తులసి** - ఆకుల కోత కొనసాగించాలి. విత్తనాల కోసం మొక్కలు బాగా ఎండిన తరువాత నేల మట్టం నుండి సుమారు 15 సెం.మీ. ఎత్తులో కోసి, సిమెంట్ నేలపై కొట్టి విత్తనాలను వేరుచేయాలి.

- **ధనియాలు**
    - ➢ విత్తిన ధనియాల పంటకు ఎండల తీవ్రత నుండి రక్షణ కోసం క్రమం తప్పకుండా తేలికపాటి నీటి తడులు ఇవ్వండి.
    - ➢ పంట ఏపుగా పెరగడానికి పొలంలో ఉన్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేసి శుభ్రంగా ఉంచండి.
    - ➢ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్**
    - ➢ పెరిగిన **ఆయిల్ పామ్** తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 160–200 లీటర్ల నీరు ఇవ్వాలి,
    - ➢ తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ 3 కిలోలు, ఎం.ఓ.పీ 5 కిలోలు, మెగ్నీషియంసల్ఫేట్ 1.2 కిలోలు మరియు బోరాక్స్ 240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.
    - ➢ కొత్తగా నాటిన తోటలలో మొవ్వకుళ్లు తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ ఈతెగులు లక్షణాలు కనిపిస్తే, తోటలోని అన్నిచెట్ల మొవ్వభాగం తడిచేలా 300 మి.లీనీటిలో 3 గ్రాముల క్లోరోతాలోనిల్ (కవచ్) లేదా 1 గ్రాము కార్బెండజిమ్ (బావిస్టిన్) కు 2 గ్రాముల స్ట్రెప్టోమైసిన్సల్ఫేట్ (ప్లాంటామైసిన్) కలిపిన మిశ్రమంతో తడపాలి.

**పూలు**

**వర్షాకాలపు పూల పంటల కోసం పొలం తయారీ**

MB నాగలి, కల్టివేటర్ మరియు రోటోవేటర్‌లను ఉపయోగించి, నేల మెత్తగా తయారయ్యేలా పొలాన్ని చక్కగా సిద్ధం చేయాలి. ఆ తర్వాత, ప్రాథమిక ఎరువుగా (basal dose) హెక్టారుకు 8 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువుతో పాటు, 1 కిలో 'ట్రైకోడెర్మా హార్జియానం'తో సుసంపన్నం చేసిన 40 కిలోల వేప పిండిని పొలంలో వేయాలి.

**అన్ని బహువార్షిక పూల పంటలకు**

ఈ వారం అధిక ఉష్ణోగ్రతల కారణంగా, ప్రాణరక్షణ కోసం ఒక రోజు విడిచి ఒక రోజు నీటిపారుదల అందించండి. మధ్యాహ్నం వేళల్లో పురుగుమందుల పిచికారీని నివారించండి, ఎందుకంటే అది ఆకులు మాడిపోవడానికి కారణం కావచ్చు.